15-01-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - పావనముగా అయ్యేందుకు స్మృతి యాత్ర ఎంతో తప్పనిసరి, ఇదే ముఖ్యమైన సబ్జెక్టు, ఈ యోగబలము ద్వారా మీరు సేవాధారులుగా, గుణవంతులుగా అవ్వగలరు"

ప్రశ్న:- పిల్లలైన మీరు ఏ యోగమునైతే నేర్చుకుంటారో, ఇదే అన్నింటికన్నా అతీతమైన యోగము, అది ఎలా?

జవాబు:- ఈ రోజు వరకూ ఏ యోగమునైతే నేర్చుకుంటూ లేక నేర్పిస్తూ వచ్చారో, ఆ యోగము మనుష్యులకు మనుష్యులతో జోడించబడింది. కానీ ఇప్పుడు మనం నిరాకారునితో యోగాన్ని జోడిస్తాము. నిరాకార ఆత్మ నిరాకార తండ్రిని స్మృతి చేయడం - ఇది అన్నింటికన్నా అతీతమైన విషయము. ప్రపంచములో ఎవరైనా భగవంతుడిని స్మృతి చేసినా కానీ పరిచయం లేకుండా చేస్తారు. కర్తవ్యము గురించి తెలియకుండా ఎవరినైనా స్మృతి చేయడము అనేది భక్తి. జ్ఞానవంతులైన పిల్లలు పరిచయ సహితంగా స్మృతి చేస్తారు.

ఓం శాంతి. ఆత్మిక తండ్రి కూర్చొని పిల్లలకు అర్థం చేయిస్తారు. పిల్లలకు మొట్టమొదట తండ్రి పరిచయం లభించింది. పసి బిడ్డ జన్మించగానే మొట్టమొదట వారికి తల్లిదండ్రుల పరిచయం లభిస్తుంది. మీలో కూడా నంబరువారు పురుషార్థం అనుసారంగా రచయిత అయిన తండ్రి పరిచయము లభించినవారు ఉన్నారు. ఉన్నతోన్నతమైనవారు తండ్రేనని, వారి మహిమనే తెలియజేయాలని కూడా పిల్లలకు తెలుసు. శివాయ నమః అని మహిమ చేస్తారు, బ్రహ్మాయ నమః, విష్ణు నమః అన్నది శోభించదు. శివాయ నమః అన్నది శోభిస్తుంది. బ్రహ్మా దేవతాయ నమః, విష్ణు దేవతాయ నమః అన్న పదాలు శోభిస్తాయి. వారిని దేవతలు అని అనాల్సి ఉంటుంది. ఉన్నతోన్నతమైనవారు భగవంతుడు. ఎవరైనా వచ్చినప్పుడు మొట్టమొదట తండ్రి మహిమను తప్పకుండా తెలియజేయాలి. వారు సుప్రీమ్ తండ్రి. తండ్రి మహిమను ఎలా వినిపించాలి అన్నది పిల్లలు మర్చిపోతారు. వారు సుప్రీమ్ తండ్రి, టీచర్, అలాగే సద్గురువు కూడా అన్నది మొట్టమొదట అర్థం చేయించాలి. ముగ్గురినీ స్మృతి చేయాల్సి ఉంటుంది. ఆ మాటకొస్తే మూడు రూపాలలోనూ శివబాబానే స్మృతి చేయాలి. ఈ విధంగా తప్పకుండా స్మృతి చేయాల్సి ఉంటుంది. మీకు తండ్రి మహిమ గురించి తెలుసు, అందుకే కదా మహిమ చేస్తారు. వారైతే ఉన్నతోన్నతుడైన తండ్రి రాయి-రప్పలలో ఉన్నట్లుగా చెప్పారు. మనుష్యులలో కూడా ఉన్నట్లుగా చెప్తారు కానీ మనుష్య తనువులో కూడా ఎల్లప్పుడూ ఉండలేరు. వారు కేవలం అప్పుగా తీసుకుంటారు. నేను ఇతడి తనువును ఆధారంగా తీసుకుంటాను అని వారు స్వయం చెప్తారు. కావున తండ్రి సత్యమైనవారు అన్న మొదటి విషయాన్ని పక్కా చేయాలి. వారే సత్యనారాయణ కథను వినిపిస్తారు. నరుని నుండి నారాయణునిగా సత్యమైన తండ్రి తయారుచేసారు. సత్యయుగములో ఈ లక్ష్మీ-నారాయణుల రాజ్యము ఉండేది. వారు ఎలా తయారయ్యారు? ఎవరు తయారుచేసారు? కథను ఎప్పుడు వినిపించారు? రాజయోగాన్ని ఎప్పుడు నేర్పించారు? ఇవన్నీ మీరు ఇప్పుడు అర్థం చేసుకుంటారు. మిగిలిన యోగాలన్నీ మనుష్యులు మనుష్యులతో చేసేవి. మనుష్యుల యోగము నిరాకారునితో ఉండటమనేది జరుగదు, అది కూడా పరిచయముతోపాటు యోగం ఉండడమనేది జరగదు. ఈ రోజుల్లో శివునితో యోగము జోడిస్తారు, పూజ చేస్తారు కానీ వారి గురించి ఎవరికీ తెలియదు. ప్రజాపిత బ్రహ్మా తప్పకుండా సాకార ప్రపంచములో ఉంటారు అన్నది కూడా అర్థం చేసుకోరు. తికమకలో ఉన్నారు. ప్రజాపిత బ్రహ్మా మొట్టమొదట సత్యయుగములో ఉండాలని భావిస్తారు. ఒకవేళ సత్యయుగములో ప్రజాపిత బ్రహ్మా ఉన్నట్లయితే మళ్ళీ సూక్ష్మవతనంలో వారిని ఎందుకు చూపించారు? దాని అర్థాన్ని తెలుసుకోరు. ఈ సాకార బ్రహ్మా కర్మబంధనంలో ఉన్నారు, ఆ సూక్ష్మ బ్రహ్మా కర్మాతీతంగా ఉన్నారు. ఈ జ్ఞానం ఎవ్వరిలోనూ లేదు. జ్ఞానమిచ్చేవారు ఒక్క తండ్రే. వారు ఎప్పుడైతే వచ్చి జ్ఞానాన్ని ఇస్తారో, అప్పుడే మీరు ఇతరులకు వినిపిస్తారు. ఎవరికైనా తండ్రి పరిచయాన్ని ఇవ్వడం చాలా సహజము. అల్ఫ్ గురించే అర్థం చేయించాలి. వీరు సర్వాత్మల అనంతమైన తండ్రి. ఎవరికైనా పరిచయము ఇవ్వడంలో ఏ కష్టమూ లేదు. ఇది చాలా సహజము. కానీ నిశ్చయము లేదు, అభ్యాసము లేదు అంటే ఎవరికీ అర్థం చేయించలేరు. ఎవరికైనా జ్ఞానమివ్వటం లేదు అంటే అజ్ఞానులు అని అర్థము. జ్ఞానం లేకపోతే అది భక్తి అయినట్లు కదా. దేహాభిమానము ఉంది. దేహీ-అభిమానులలోనే జ్ఞానం ఉంటుంది. నేను ఆత్మను, నా తండ్రి పరమపిత పరమాత్మ, వారే తండ్రి, టీచర్, సద్గురువు కూడా. ప్రజాపిత బ్రహ్మా కూడా ఉన్నారు కదా. తండ్రి ప్రజాపిత బ్రహ్మా యొక్క కర్తవ్యము గురించి కూడా తెలియజేసారు. అలాగే తమ కార్యము గురించి కూడా తెలియజేసారు. మనుష్యులైతే శివుడిని మరియు శంకరుడిని కలిపి ఒకటిగా చేసేసారు. శంకరుడు కన్ను తెరిచినప్పుడు వినాశనం జరిగింది అని అంటారు. ఇప్పుడు వినాశనము అనేది బాంబుల ద్వారా, ప్రకృతి వైపరీత్యాల ద్వారా జరుగుతుంది. శివ శంకర్ మహాదేవ్ అని అంటారు. ఈ

చిత్రము యథార్థమైనదేమీ కాదు. ఇవన్నీ భక్తి మార్గపు చిత్రాలు. అక్కడ ఇటువంటి విషయమేదీ లేదు. ప్రజాపిత బ్రహ్మ కూడా దేహధారి. ఎంత లెక్కలేనంతమంది పిల్లలు ఉన్నారు. కావున ఈ చిత్రాలన్నీ పూజ కొరకే ఉన్నాయి. తండ్రి అర్థం చేయించారు - ఇతను వ్యక్తమైనవారు, వారు అవ్యక్తమైనవారు. ఎప్పుడైతే అవ్యక్తమవుతారో అప్పుడు ఫరిశ్తాగా అవుతారు. మూలవతనము, సూక్ష్మవతనము రెండూ తప్పకుండా ఉన్నాయి. సూక్ష్మ వతనంలోకి కూడా వెళ్తారు. తండ్రి అర్థం చేయించారు - మానవునిగా ఉన్న ప్రజాపిత బ్రహ్మయే ఫరిశ్తాగా అవుతారు. మళ్ళీ అందులో రాజ్యం గురించి కూడా చూపించారు. ఆ తర్వాత వీరు రాజ్యం చేస్తారు. సూక్ష్మవతనము చిత్రము లేకపోతే అర్థం చేయించడం కష్టమవుతుంది. వాస్తవానికి విష్ణువు యొక్క చతుర్భుజుని రూపము కూడా లేదు. ఇవి భక్తి మార్గపు చిత్రాలు. తండ్రి అర్థం చేయిస్తారు - ఆత్మయే పతితము నుండి పావనముగా అవ్వాలి. పవిత్రముగా అయి తన ధామములోకి వెళ్ళిపోతుంది. ఆత్మలు నిరాకారీ ప్రపంచములో ఉంటాయి, సాకారమైనవారు ఇక్కడ ఉన్నారు. ఇకపోతే సూక్ష్మ వతనానికి సంబంధించి ముఖ్యమైన కథ ఏమీ లేదు. సూక్ష్మ వతనపు రహస్యము కూడా తండ్రి ఇప్పుడే అర్థం చేయిస్తారు. కావున మూలవతనము, సూక్ష్మవతనము ఆ తర్వాత స్థూల వతనము ఉంటుంది. కావున మొదట అందరికీ తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి. భక్తి మార్గంలో కూడా తండ్రిని - ఓ భగవంతుడా, ఓ ప్రభూ అని అంటారు. కానీ కేవలం వారి గురించి తెలియదు. ఎల్లప్పుడూ శివ పరమాత్మాయ నమః అనే అంటారు కానీ శివ దేవతాయ నమః అని అనరు. బ్రహ్మ దేవతా అని అంటారు. శివుడిని పరమపిత పరమాత్మ అనే అంటారు. శివ దేవతా అని ఎప్పుడూ అనరు, శివ పరమాత్మ అనే అంటారు. మరి వారిని సర్వవ్యాపి అని ఏమైనా అనగలరా. పతితులను పావనంగా తయారుచేసే కర్తవ్యము చేయాలంటే రాయి-రప్పల్లోకి వెళ్ళి ఏమైనా చేస్తారా? దీనినే ఘోర అంధకారము అని అంటారు. ఇది కూడా డ్రామాలో నిశ్చయించబడి ఉంది.

యదా యదాహి ధర్మస్య... అని తండ్రి వచ్చి అర్థం చేయిస్తారు. ఇది ఎవరి నింద? వారేమో శ్లోకాన్ని వినిపించిన తర్వాత అర్థం చెప్తారు. పిల్లలైన మీరు అక్కడకు వెళ్ళి చూడాలి. మేము దీని అర్థాన్ని వివరిస్తాము అని చెప్పాలి. అప్పుడు వెంటనే కూర్చొని వినిపించాలి. వీరు బి.కే.లు అని వారేమీ వెంటనే అర్థం చేసుకోరు. తెల్ల వస్త్రాలు ధరించినా కానీ ముద్ర ఏమైనా వేయబడి ఉందా. మీరు ఎక్కడికైనా వెళ్ళి వినవచ్చు మరియు దీని అర్థము చెప్పండి అని అడుగవచ్చు. వారేమి చెప్తారో చూడండి. మిగిలిన ఈ చిత్రాలన్నీ విస్తారంగా అర్థం చేసుకోవాల్సినవి. అపారమైన జ్ఞానము ఉంది. సాగరాన్ని సిరాగా చేసినా... అంతము ఉండదు. తిరిగి సెకండులో చెప్పాల్సిన విషయాన్ని కూడా వినిపించారు, కేవలం తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి. ఆ అనంతమైన తండ్రే స్వర్గ రచయిత. వారి పిల్లలమైన మనమందరమూ సోదరులము. మరి మనకు కూడా తప్పకుండా స్వర్గ రాజ్యం ఉండాలి, కానీ అది అందరికీ లభించదు. తండ్రి భారత్ లోనే వస్తారు మరియు భారతవాసులే స్వర్గవాసులుగా అవుతారు. మిగిలినవారు రావడమే చివర్లో వస్తారు. ఇది చాలా సహజము, కానీ అర్థం చేసుకోరు. బాబాకైతే ఆశ్చర్యం అనిపిస్తుంది. ఒకానొకరోజు వేశ్యలు మొదలైనవారు కూడా వచ్చి వింటారు. చివర్లో వచ్చేవారు చురుకుగా ఉంటారు. అక్కడికి కూడా ఎవరైనా వెళ్ళి సేవ చేయవచ్చు. చాలా మందికి సిగ్గుగా అనిపిస్తుంది, దేహాభిమానం ఎంతగానో ఉంది. బాబా అంటారు - వేశ్యలకు కూడా అర్థం చేయించాలి. భారత్ పేరును వారే కింద పడేసారు. ఇందులో ముఖ్యంగా యోగబలము కావాలి. ఇప్పుడు పూర్తిగా పతితులుగా ఉన్నారు, పావనులుగా అయ్యేందుకు స్మృతి యాత్ర చేయాలి. ఇప్పుడు ఆ స్మృతి బలము కాస్త తక్కువగా ఉంది. కొందరిలో జ్ఞానం ఉంది కానీ స్మృతి తక్కువగా ఉంది. ఇది కష్టమైన సబ్జెక్టు, ఇందులో ఎప్పుడైతే పాస్ అవుతారో అప్పుడు వేశ్యల ఉద్ధరణ చేయగలుగుతారు. మంచి-మంచి అనుభవీ మాతలు వెళ్ళి అర్థం చేయించాలి. కన్యలకైతే అనుభవం లేదు. మాతలు అర్థం చేయించవచ్చు. తండ్రి అంటారు - పవిత్రముగా అయినట్లయితే విశ్వాధిపతులుగా అవుతారు. ప్రపంచమే శివాలయముగా అవుతుంది. సత్యయుగాన్ని శివాలయము అని అంటారు, అక్కడ అపారమైన సుఖము ఉంటుంది. ఇప్పుడు పవిత్రముగా అవుతాము అన్న ప్రతిజ్ఞను చేయమని తండ్రి చెప్తున్నారని వారికి కూడా అర్థం చేయించండి. ఇటువంటి పతితులను పావనంగా తయారుచేసే ఖడ్గము చాలా పదునైనదిగా ఉండాలి. అందుకు కాస్త ఆలస్యము ఉన్నట్లు ఉంది. అర్థం చేయించడంలో కూడా నంబరువారుగా ఉన్నారు. సెంటర్ లో ఉంటారు. అందరూ ఏకరసంగా లేరు అని బాబాకు తెలుసు. సేవ కోసం ఎవరైతే వెళ్తారో, వారిలో రాత్రికి-పగలుకు ఉన్నంత తేడా ఉంది. కావున మొదట ఎవరికైనా అర్థం చేయించినప్పుడు తండ్రి పరిచయాన్ని మాత్రమే ఇవ్వండి. తండ్రి మహిమనే చేయండి. ఇన్ని గుణాలు తండ్రికి తప్ప ఇంకెవ్వరికీ ఉండవు. వారే గుణవంతులుగా తయారుచేస్తారు. తండ్రే సత్యయుగాన్ని స్థాపన చేస్తారు. ఇప్పుడు ఇది సంగమయుగము, ఇప్పుడు మీరు పురుషోత్తములుగా అవుతున్నారు. ఆత్మలైన మీకు కూర్చొని అర్థం చేయిస్తారు. ఈ శరీరము ఆత్మదేనని అర్థం చేయిస్తారు. ఎవరు ఎంతవరకు అర్థం చేసుకుంటున్నారు అన్నది ముఖం ద్వారా తెలుస్తుంది. ఎవరైనా మూడీగా ఉంటే వారి ముఖమంతా మారిపోతుంది. ఆత్మగా భావిస్తూ కూర్చున్నట్లయితే

ముఖము కూడా బాగుంటుంది. ఇది కూడా ప్రాక్టీస్ చేయాల్సి ఉంటుంది. గృహస్థంలో ఉండేవారు అంతగా సంతోషంలో ఉండలేరు ఎందుకంటే వ్యాపార-వ్యవహారాలతో కూడిన పనులు ఉంటాయి. పూర్తి అభ్యాసము చేసినప్పుడు నడుస్తూ-తిరుగుతూ, లేస్తూ-కూర్చుంటూ దృఢంగా ఉంటారు. స్మృతి ద్వారానే మీరు పావనముగా అవుతారు. ఎంతగా ఆత్మ యోగములో ఉంటుందో, అంతగా పావనముగా అవుతుంది. సత్యయుగములో మీరు సతోప్రధానంగా ఉన్నప్పుడు చాలా సంతోషంగా ఉండేవారు.

ఇప్పుడు సంగమములో మీరు నవ్వుతూ-ఆహ్లాదంగా ఉంటారు, అనంతమైన తండ్రి లభించారు ఇంకేమి కావాలి. తండ్రిపై బలిహారమవ్వాలి. షావుకార్లు ఎవరో అరుదుగా వెలువడుతారు. పేదవారికే ఇది లభిస్తుంది, డ్రామాయే ఈ విధంగా తయారై ఉంది. నెమ్మది-నెమ్మదిగా వృద్ధి చెందుతూ ఉంటారు. కోట్లల్లో ఏ ఒక్కరో విజయమాలలోని మణులుగా అవుతారు. ఇకపోతే ప్రజలైతే నంబరువారుగా తయారవ్వాల్సిందే. ఎంత లెక్కలేనంతమంది తయారవుతారు. షావుకార్లు, పేదవారు అందరూ ఉంటారు. ఇక్కడ పూర్తి రాజధాని స్థాపనవుతుంది. మిగిలినవారంతా తమ-తమ సెక్షన్లలోకి వెళ్ళిపోతారు. కావున తండ్రి అర్థం చేయిస్తారు - పిల్లలు దైవీ గుణాలను కూడా ధారణ చేయాలి. మీ ఆహార పానీయాలు కూడా బాగుండాలి. నేను ఫలానా వస్తువును తినాలి అన్న ఆశను మీరెప్పుడూ పెట్టుకోకూడదు. ఈ ఆశలు ఇక్కడ ఉంటాయి. వానప్రస్థుల యొక్క ఎన్నో పెద్ద-పెద్ద ఆశ్రమాలను బాబా చూసారు. వారు చాలా శాంతిగా ఉంటారు. ఇక్కడ ఈ అనంతమైన విషయాలన్నింటినీ తండ్రి అర్థం చేయిస్తారు. వేశ్యలు, గణికలు కూడా ఎటువంటివారు వస్తారంటే, వారు మీ కన్నా చురుకుగా ముందుకు వెళ్ళిపోతారు. చాలా ఫస్ట్ క్లాస్ అయిన పాటలను పాడుతారు, వాటిని వినడంతోనే సంతోషపు పాదరసము ఎక్కిపోతుంది. ఎప్పుడైతే ఇలా పడిపోయిన వారికి మీరు అర్థం చేయించి శ్రేష్ఠంగా తయారుచేస్తారో, అప్పుడు మీ పేరు కూడా ఎంతో ఉన్నతిలోకి వెళ్తుంది. వీరు వేశ్యలను కూడా ఇంత ఉన్నతంగా తయారుచేస్తారు అని అంటారు. వారు స్వయం - మేము శూద్రులుగా ఉండేవారము, ఇప్పుడు బ్రాహ్మణులుగా అయ్యాము, మళ్ళీ మేము దేవతలుగా, క్షత్రియులుగా అవుతాము అని అంటారు. వారేమైనా ఉన్నతిని పొందుతారా లేదా అని బాబా ప్రతి ఒక్కరి గురించి అర్థం చేసుకోగలరు. చివర్లో వచ్చేవారు వారికన్నా ముందుకు వెళ్ళిపోతారు. మున్ముందు మీరు అన్నీ చూస్తారు. ఇప్పుడు కూడా చూస్తున్నారు. కొత్త పిల్లలు సేవలో ఎంతగా గెంతులు వేస్తున్నారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. పతితులను పావనంగా తయారుచేసే సేవను చేయండి, గణికులకు, వేశ్యలకు జ్ఞానాన్ని ఇవ్వండి, పడిపోయినవారిని నిలబెట్టండి, వారిని ఉద్ధరించండి, అప్పుడు పేరు ప్రఖ్యాతమవుతుంది.

2. స్వయం యొక్క దృష్టిని పవిత్రంగా తయారుచేసుకునేందుకు నడుస్తూ-తిరుగుతూ - నేను ఒక ఆత్మను, ఆత్మతోనే మాట్లాడుతున్నాను అని ప్రాక్టీస్ చేయండి. తండ్రి స్మృతిలో ఉన్నట్లయితే పావనముగా అవుతారు.

వరదానము:- అనాది స్వరూపపు స్మృతి ద్వారా సంతుష్టతను అనుభవము చేసే మరియు చేయించే సంతుష్టమణి భవ
మీ అనాది మరియు ఆది స్వరూపాన్ని స్మృతిలోకి తీసుకురండి మరియు అదే స్మృతి స్వరూపములో స్థితులైనట్లయితే స్వయము కూడా స్వయముతో సంతుష్టులుగా ఉంటారు మరియు ఇతరులకు కూడా సంతుష్టతా విశేషతను అనుభవం చేయించగలుగుతారు. అసంతుష్టతకు కారణము అప్రాప్తి. పొందాల్సిందేదో పొందేసాను... అన్నది మీ స్లోగన్. తండ్రికి చెందినవారిగా అవ్వటము అనగా వారసత్వానికి అధికారులుగా అవ్వటము, ఇటువంటి అధికారి ఆత్మలు సదా నిండుగా, సంతుష్టమణులుగా ఉంటారు.

స్లోగన్:- తండ్రి సమానంగా అయ్యేందుకు - అర్థం చేసుకోవటము, కోరుకోవటము మరియు చెయ్యటము, ఈ మూడింటి యొక్క సమానత ఉండాలి.

అవ్యక్తి సైలెన్స్ ద్వారా డబుల్ లైట్ ఫరిశ్తా స్థితిని అనుభవము చెయ్యండి

వరదానీ రూపము ద్వారా సేవ చేసేందుకై ముందుగా స్వయములో శుద్ధ సంకల్పాలను ధారణ చెయ్యండి మొత్తము రోజంతా శుద్ధ సంకల్పాల సాగరపు అలలలో తేలియాడుతూ ఉండండి మరియు ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో శుద్ధ సంకల్పాల సాగరపు లోతులలోకి వెళ్ళి సైలెన్స్ స్వరూపులుగా అయిపోండి. మీ ఈ డీప్ సైలెన్స్ స్థితి వాయుమండలాన్ని పరివర్తన చేస్తుంది మరియు మీరు స్వయాన్ని డబుల్ లైట్ ఫరిశ్తాగా అనుభవము చేస్తారు.